# అడల్ట్స్ ఓన్లీ కథ A




# ఆపరేషన్

''సారీ నయునా. మరో మారు చెప్తున్నా. నేనేం కావాలని ఆ పని చేయలేదు. గాలికి ఆ అమ్మాయి చున్నీ ఎగరడం.. క్యాజువల్‌గా అది నా సమీపంలోకి రావడం... ఆ అమ్మాయికి నేనివ్వడం.. అవన్నీ యాధృచ్ఛికం. కేవలం కాకతాళీయం. సారీ.. నిన్ను నొప్పిస్తే అసలు నీకు తాళి కట్టాక.. పరస్త్రీ..''

''అయితే తాళి కట్టకముందు అయ్యగారు చాలా చేసేరన్న మాట''

''అబ్బే అదేం లేదు. నన్ను నమ్ము''

అంటూ ఒక్కసారిగా దగ్గరకు లాక్కుని కాళ్ళమీద కాళ్ళు వేశాడు.



అంతే!

ఒక్కసారిగా విదిలించి కొట్టింది సునయున.

ఈశ్వర్ బిత్తరపోయాడు.

ఆ దృశ్యం కళ్ళముందు మెదిలి సునయునను మరింత ఉడికిస్తోంది. ఈశ్వర్ ఆఫీస్ నుండి రాగానే షాపింగ్‌కని బయులుదేరారు. దారిలో ఫ్రూట్ మార్కెట్‌లో ఆపిల్స్ కొంటుంటే అప్పుడు జరిగిందా సంఘటన. కాస్త దూరంలో ఓ నాజూకు అమ్మాయి సెల్‌లో ఒయ్యారాలు ఒలకబోస్తూ మాట్లాడటం.. అందరి కళ్ళు ఆమె మీదే... ఈశ్వర్‌ని కూడా గమనించకపోలేదు. ఇంతలో ఒక్కసారిగా గాలి దుమారం రావడం.. ఆవిడగారి చున్నీ గాలిలో గిరికీలు కొట్టడం.. ఈశ్వర్ వైపే రావడం.. చున్నీ కోసం కొంతమంది పరుగెత్తడం.. ఈయునగారు అంతమందిలో దాన్నందుకుని విజయుగర్వంతో ఆ అమ్మాయికి అందివ్వడం. ఆవిడగారు వగలుపోతూ థాంక్స్ చెప్పడం...ఎవరో 'అదృష్టంరా' అంటే మరొకడు 'ఎంతవారుగానీ..వేదాంతులైన గానీ..' అంటూ పాడటం...

ఛీ.. మగమహారాజులు.. సునయునకు ఉక్రోషం తన్నుకొచ్చింది.

''నయునా ప్లీజ్''

''నో!''

మధ్యలో రెండు దిండ్లు అడ్డం పెట్టి అటు తిరిగి పడుకుంది.

''సరే.. ఏం చేస్తాం.. ఈ దేవిగారు అలకబూనారు. ఓ దేవీ నువ్వయినా రా..''

**శృంగార కథల పోటీలో బహుమతి అందుకున్న రచన**

**'సనారాజియనవి'**

''ఎవరూ..ఆ సెల్ దేవా?''

''అబ్బే కాదు. నిద్రా దేవి''

నవ్వొచ్చింది సునయునకు. అయినా తమాయించుకుని ఈ రోజు పస్తుపెట్టాలి. బుద్ధాస్తుంది... అనుకుంటూ నిద్రలోకి జారుకుంది.

రాత్రి జరిగిందానికి ఈశ్వర్‌లో కూడా బెట్టు పెరిగింది. తనూ మెట్టు దిగ కూడదనుకున్నాడు. వెంటనే ఓ ఆలోచన వచ్చింది. ట్రింగ్ ట్రింగ్ బెల్‌కు కీ యిచ్చి..ప్యాడ్‌కు కొన్ని తెల్లకాగితాలు క్లిప్ చేసి పెట్టాడు.

''బ్రషింగ్‌కి వెళుతున్నా..కాస్త కాఫీ నా ముఖాన పోసేదేమైనా ఉందా'' అంటూ రాసి బెల్ కొట్టి బాత్‌రూమ్‌లో దూరాడు ఈశ్వర్.

సునయున ముందు గదిలోకొచ్చి ఆ ఏర్పాట్లు అవీ చూసి నవ్వుకుంది.

వేడి వేడి కాఫీ తెచ్చి పెన్నందుకుంది.

''వేడి కాఫీ ముఖాన పోసుకుంటే పోయేను ముఖారవిందం..

కొద్ది కొద్దిగా నోటితో తాగితే పొందేవు మధురానందం..'' అని రాసి బెల్ మ్రోగించి కిచెన్‌లోకి వెళ్ళింది.

లడాయి..' అని రాసింది.

ఆ యింట్లో గమ్మత్తైన అలకల కవితల యుద్ధం..

ఈశ్వర్ టిఫిన్ చేసేసరికి లంచ్ బాక్స్ రెడీ చేసేసింది సునయున.

ఆఫీస్‌కి వెళ్ళేటప్పుడు సునయున పెదాలను ఎంగిలి చేసి కాని కదిలేవాడు కాదు ఈశ్వర్. కాని రాత్రి జరిగిందానికి తనూ బింకంగానూ ఉండాలి అనుకుంటూ బెల్ కొట్టి వెళ్ళిపోయాడు ఆఫీస్‌కి.

ఏం పలకరిస్తే ఏమవుతుందో ఈయనగార్కి.. ఎకసెక్కెంగా అనుకుంది. పోనీ తనే పలకరించి ఉండాల్సిందేమో... అనుకుంటూ ఏం రాశారా అని ప్యాడ్ అందుకుంది.

''...''

''నీకా యోగం ఎప్పుడు కలుగుతుందో..నీ కడుపున కాయి సంగతెలా ఉన్నా మా కళ్ళలో మాత్రం కాయలు తెగ కాస్తున్నాయి''

''అత్తయ్యగారండీ...అక్కడ అందరూ బాగున్నారా?'' అడిగింది సునయున భయంగా. అప్పటికే ఆవిడ అటు ఫోన్ పెట్టేసింది.

సునయున మనసంతా వికలమైపోయింది.

ఈశ్వర్ సునయున పెళ్ళయి రెండేళ్ళయింది. మొదటి సంవత్సరం పిల్లల్ని వద్దనుకున్నారు. రెండో సంవత్సరంలో అత్తగారి సాధింపులు మొదలయ్యాయి. అవి రాను రాను మరీ ఎక్కువయ్యాయి. తనూ మాతృత్వం కోసం ఎదురుచూస్తోంది. ఏమైనా ఇక తను అలకలు పూర్తిగా మానేసి ప్రతీ రాత్రి వసంత రాత్రి చేసుకోవాలి అనుకుంది సునయున.

## అక్క కోసం...

తన అక్క సుష్మా రెడ్డి అంటే వివేక్ ఓబెరాయ్‌కి ఎంతో ఇష్టంట. అందుకని వాళ్లనెలాగయినా ఒకటి చేద్దామని నా వంతు ప్రయత్నం చేస్తున్నాను అంటోంది సమీరా రెడ్డి. వివేక్-సమీరా కలిసి సినిమాలో నటిస్తున్న సమయంలో వివేక్- సుష్మాను తెగ పొగిడాడట. సుష్మా ఎంతో బావుంటుందని, అదనీ ఇదనీ... దాంతో బోల్డు ఇదైపోయిన సమీరారెడ్డి సుష్మా-వివేక్‌ల ప్రేమాయణానికి తన వంతు 'మాటసాయం' చేయడం మొదలెట్టింది. ఈ చెల్లిగారు అక్క కోసం చేస్తున్న ఈ ప్రేమసాయం పెళ్లి వరకూ దారితీస్తుందో లేదో?



కాఫీ సిప్ చేస్తూ సునయున రాసింది చదివి నవ్వుకుని పెన్ తీసుకున్నాడు.

స్నానానికి బాత్‌రూమ్‌లో దూరుతూ మరోసారి బెల్ మ్రోగించాడు.

మళ్ళీ ఏం రాశారూ..అనుకుంటూ వచ్చింది సునయున.

''కాఫీకి థాంక్స్. అయినా గిల్లికజ్జాలు పెట్టుకునే అమ్మాయి..నీ కళ్ళలో ఉందిలే..కాదు కాదు నీకిక్కాసింత కవిత్వం ఉన్నదనా భలే బడాయి.''

సునయిన నవ్వుకుని 'బుల్లి బైకున్న షోకిలా అబ్బాయి, నీ నాటకాలు నాకు తెలిసీ..ఈ

''నీ ముద్దుకోసం ముఖం వాచిపోయిన వారెవరూ లేరులే ఇక్కడ'' సునయున ముఖంలో చిరుకోపం...అంతలోనే ఈరోజు ఈ 'ఆట'కిక ఫుల్‌స్టాప్ పెట్టాలి. రాత్రి ఈశూని నిద్ర పోనివ్వకూడదు అనుకుంది.

సునయున స్నానం చేసి కురులను ఆరబెట్టుకుంటుంటే ఫోన్ మ్రోగింది.

అటునుంచి అత్తగారు..సునయున క్షణం మ్రాన్పడిపోయింది.

''ఏమే కోడలు పిల్లా..ఏదైనా విషయం విశేషం ఉందా..''

టైమ్ నాలుగైంది. కాలింగ్ బెల్ మోత. ఈ టైమ్‌లో ఎవరా అనుకుంటూ తలుపు తీసింది సునయున.

ఎదురుగా ఈశ్వర్. ఆశ్చర్యపోయింది ఈ టైమ్‌లో...

''ఈశూ...'' అంటూ ఒక్కుదుటన చుట్టేసింది. భుజాలకు తడి తగలడంతో ''ఏయ్

నయనా.. ఏమయింది.. ఎందుకా ఏడుపు..సారీ..నిన్న తప్పు నాదేమో..'' అన్నాడు నయన కళ్ళను తుడుస్తూ.

''తప్పు నాదీ ఉంది. నిన్ను బాధ పెట్టాను'' అంది గోముగా.

''ఆ విషయం వదిలెయ్''

''అవును. ఈశూ ఏమయింది. ఈ టైమ్‌లో వచ్చారు''

''మా బంధువుల అమ్మాయి పెళ్ళి ఉంది. పెళ్ళి ఈరోజు రాత్రికే..మన అడ్రస్ తెలీక ఆఫీస్‌కి ఫోన్ చేశారు. వెళ్ళాలి. ఆఫీస్‌లో పర్మిషన్ అడిగాను. నయనా..పెళ్ళికి యిద్దరం వెళ్ళాలి తప్పదు..వస్తున్నావా?''

''ష్యూర్..అలాగే..ఎక్కడ..''

''సిటీకి పదిహేను కిలోమీటర్ల దూరంలో..ఫార్మ్ హౌసెస్ దగ్గరలో..తప్పదు నయనా..రాత్రి బాగా లేటవుతుందేమో..ముహూర్తం తొమ్మిదీ పదికి..''

''ఈశూ..అత్తయ్య మళ్ళీ ఫోన్ చేశారు'' సునయన కళ్ళలో మళ్ళీ చిప్పిల్లిన నీళ్ళు.

''నయనా..లైట్ లేలో యార్. మన ప్రయత్నం మనం చేస్తున్నాం కదా!'' అంటూ సునయనను ఒక్కుదుటున ఎత్తి బెడ్ మీద పడేశాడు. ఎర్రని ఆమె పెదవులందుకున్నాడు. తమకంతో హత్తుకుపోతూ సునయన..అంతలోనే విడిపించుకుని అంది-

''ఈశ్వర్.. పెళ్ళికి వెళ్ళాలి..లేటవుతుంది''

''ఊహు..''

''ఈశూ..ప్లీజ్..నా మాట విను ప్లీజ్..''

''సరే..''

★ ★ ★

బైక్ మీద గంటన్నర పట్టింది.

''సునయన'' అంటూ అక్కడ ఉన్న వారందరికీ పరిచయం చేశాడు.

భోజనాలయ్యేసరికి రాత్రి పదయ్యింది. ఆ రాత్రి అక్కడే ఉండమంటున్నా..ప్రొద్దుటే ఆఫీస్‌కి వెళ్ళాలని అందరి దగ్గరా వీడ్కోలు చెప్పి తిరిగి ప్రయాణం అయ్యారు.

అప్పటికే ఆకాశంలో ఓ మూలగా మెరుస్తోంది.

పది నిముషాలు గడిచాయో లేదో..క్షణాల్లో మేఘాలు కమ్ముకున్నాయి. చల్లగాలి ప్రారంభమైంది. వాతావరణం పూర్తిగా మారిపోయింది చూస్తుండగానే. సన్నని చినుకులు. రెయిన్ కోటు తీసి వేసుకున్నాడు ఈశ్వర్. అందులోనే చాలీ చాలక ఒదిగి కూర్చుంది సునయన ఈశ్వర్‌ని హత్తుకుని.

బైక్ వేగం మరింత పెంచాడు.

చూస్తుండగానే భోరున వర్షం. ఆకాశం చిల్లుపడిందాన్నట్లు... కరంటు పోయింది. ఉరుములు..మెరుపులు..

''ఈశూ భయంగా ఉంది..'' అంటున్న సునయనని మరింత హత్తుకున్నాడు.

ఎటు చూసినా నీళ్ళే. బండి నడపడం కష్టంగా ఉంది.

అప్పుడప్పుడూ వచ్చే పోయే లారీల లైట్ల వెలుగులు. ఆ చీకటి..నిర్జన ప్రాంతం. ఈశ్వర్ గుండెల్లో కూడా గుబులుగానే ఉంది.

ఇంతలో చీకట్లో రోడ్డు సరిగ్గా కనపడక ఓ నీటి గుంతలోకి బైక్ వెళ్ళడం..బాలన్స్ తప్పడం..కింద పడటం, బైకు నీళ్ళలో..

''నయనా..ఏం కాలేదు కదా..''

''అబ్బ ఈశూ లక్కీ ఏం కాలేదు. అక్కడే ఉండిపోవాల్సిందేమో అనవసరంగా వచ్చాం..''

బండి తీసి..ఎంతసేపు కిక్ కొట్టినా స్టార్టవ్వ లేదు. సిటీ నాలుగు కిలోమీటర్లు దూరం ఉంటుంది. టైము పదకొండయింది.


సునయనకి భయంగాను..బెంగగాను ఉంది.

ఈశ్వర్‌కి చప్పున గుర్తొచ్చింది.

''నయనా..ఓ అరకిలోమీటరు దూరంలో ఓ

## తమిళ హాసిని ఇలియానా!

**తెలుగులో 'బొమ్మరిల్లు' సినిమాతో హాసినిగా క్రేజ్ సంపాదించుకుంది జెనీలియా. ఈ సినిమా తమిళ వెర్షన్‌లో ఇలియానా నటిస్తుందని తాజా సమాచారం. విజయ్ హీరో కాగా ఇలియానా హీరోయిన్‌గా ఈ తమిళ సినిమా త్వరలోనే సెట్స్‌కి వెళ్తుంది. 'పోకిరి'లాంటి బంపర్ హిట్ సినిమాలో నటించిన ఇలియానా ఆ సినిమా తమిళ రీమేక్‌లో కాల్షీట్స్ సమస్య వల్ల నటించలేకపోయింది. ఇప్పుడీ తమిళ బొమ్మరిల్లుతో కోలీవుడ్‌కి వెళ్తున్న ఇలియానా అక్కడ ఎలాంటి సెన్సేషన్ సృష్టిస్తుందో!**



పెద్ద హాస్పిటల్ ఉంది. మా కంపెనీ మెడిసిన్స్ సప్లై చేస్తుంటుంది. మెల్లగా అక్కడకు చేరాకా ఆలోచిద్దాం ఏం చేద్దామనేది..''

''సరే చేసేదేం ఉంది'' అనుకుంటూ నడుచుకుంటూ బయలుదేరారు. ఇద్దరూ పూర్తిగా తడిసిపోయారు.

బైక్‌ని నెమ్మదిగా నడిపించుకుంటూ..ఆ చీకటి..ఆ వాతావరణం థ్రిల్లింగ్ గాను భయంగానూ ఉంది. మినుకు మినుకుమనే లైట్లతో దూరంగా హాస్పిటల్ బిల్డింగ్స్ కనిపిస్తున్నాయి. ప్రాణం లేచి వచ్చినట్లయింది యిద్దరికీ.

వర్షం కొద్దిగా తగ్గు ముఖం పట్టినా ఎటు చూసినా నీళ్ళే.

పూర్తిగా తడిసిపోయిన ఇద్దరినీ మార్చి మార్చి చూశాడు హాస్పిటల్‌లో కూర్చున్న రిసెప్షనిస్టు.

ఈశ్వర్ తనని పరిచేయం చేసుకుని..తను జాబ్ చేస్తున్న ఫార్మాస్యూటికల్ కంపెనీ పేరు చెప్పి..ఏ పరిస్థితుల్లో వచ్చామో చెప్పాడు.

వాళ్ళ అవస్థ చూసి జాలి కలిగినట్లుంది అతనికి.


''మరేం ఫర్వాలేదు. ఈ పరిస్థితుల్లో ఇంటికి వెళ్ళడం అంత శ్రేయస్కరం కాదు. రాత్రికి ఇక్కడే ఉండొచ్చు. ఓ రూమ్ యిస్తా'' అన్నాడు.

అతని థాంక్స్ చెప్పి రూమ్‌కి దారితీసారు అతని వెంట.

అది డ్యాక్టర్స్ రెస్ట్ రూమ్.

''ఈ రాత్రికి ఇక్కడ మీరు హేపీగా ఉండొచ్చు. డోన్ట్‌వర్రీ. ఆ కప్ బోర్డ్‌లో టవల్సున్నాయి. తీసుకుని రిఫ్రెష్ అవండి. ఏదైనా అవసరం ఉంటే పిలవండి..'' చెప్పి వెళ్ళిపోయాడు.

ఒళ్ళంతా బురద బురదగా ఉంది. ఇద్దరూ స్నానం చేసి కప్ బోర్డ్ తెరిచేసరికి యాప్రాన్స్... డ్యాక్టర్స్ వేసుకునేవి.



## మళ్లీ 'యమగోల'

**ఆమధ్య 'దేవదాసు' సినిమాని షారుఖ్ ఖాన్‌తో హిందీలో మళ్లీ తీశారు. రామ్‌గోపాల్ వర్మ 'షోలే' తిరిగి తీస్తున్నాడు. ఇలా పాత సినిమాల్ని మళ్లీ నిర్మించడం అనేది మన తెలుగు ఫీల్డుకి కూడా సోకుతోంది. అలాంటి సన్నాహాల్లో చాలా సినిమాలున్నాయి. వాటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది 'యమగోల'. ఎన్టీఆర్ నటించిన ఈ సూపర్ హిట్ చిత్రాన్ని ఆయన మనవడు జూనియర్ ఎన్టీఆర్‌తో పునర్నిర్మించాలని దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి సన్నాహాలు చేస్తున్నట్టు టాలీవుడ్ వార్తలు. ఈ సినిమాకి 'యమదొంగ' అనే పేరు నిర్ణయించవచ్చని కూడా అంటున్నారు.**

మల్లెపూవులా ఉన్న తెల్లటి యాప్రాన్స్ ఇద్దరికీ కొత్త అందాలను తెచ్చిపెట్టాయి.

ఈశ్వర్ లైట్ ఆఫ్ చేసి బెడ్ లేంప్ వేసాడు.

''ఈశూ.. ఇదంతా చాలా థ్రిల్లింగ్‌గా ఉంది కదూ..''

''నిజం..'' అన్నాడు ఆమెనే చూస్తూ.

సునయన కాలు మీద కాలు వేసుకుని పడుకున్న తీరు ఈశ్వర్‌ని మరింత రెచ్చగొడుతోంది.

''వర్షంలో రాత్రంతా చిక్కుకు పోతామనిపించి ఎంత భయం వేసిందో తెల్సా..''

''ఓ మరలా అదంతా గుర్తు చెయ్యకు. నువ్వీ డ్రెస్‌లో ఎంత అందంగా ఉన్నావో నయనా.. కాదు.. డ్యాక్టర్ నయనా..''

నయన కిల కిలా నవ్వింది.

''అలాగా డ్యాక్టర్ ఈశ్వర్.. మరి ఆపరేషన్ మొదలుపెడదామా..'' కొంటెగా నడుం చుట్టూ చెయ్యి వేసింది.

''ఓ ష్యూర్''

ఎంతో అనుభవం ఉన్న డ్యాక్టర్స్‌లా ఆ 'ఆపరేషన్'కి సన్నద్ధమవుతున్నారు. ఎక్కడెక్కడ మీటితే సునయనలో తమకపు రాగాలు పలికించవచ్చో ఈశ్వర్‌కి కలతలామలకమే.

పావుగంట గడిచింది.

''డ్యాక్టర్ అనస్థీషియా సరిపోయింది'' మత్తుగా ఈశ్వర్ చెవిలో చెప్పింది సునయన.

ఇద్దరి యాప్రాన్స్ జారిపోయాయి. పాలరాతి శిల్పంలా ఉంది సునయన. ఎత్తైన ఆమె ఎద ఈశ్వర్‌లో గుబులు రేకెత్తిస్తోంది. అక్కడ ఈశ్వర్ పెదాల రాపిడి సునయనలో ఆవిర్లు పుట్టిస్తున్నాయి.

''నయనా.. నీ ఎద స్కార్పెల్‌గా గుచ్చుకుంటుంటే.. నా పెదాలు ఫోర్‌సిప్స్‌లా నీ లిప్స్‌ని పట్టుకోవా..''

కిల కిలా నవ్వుతోంది నయన.

ఈశ్వర్ చేతివ్రేళ్ళు శరీరాన్ని మీటుతుంటే సునయన గింగిర్లే తిరుగుతోంది. మత్తుగా మూలుగుతోంది.

ఇద్దరిలో రక్తప్రసారం పెరిగిపోయింది.

''డ్యాక్టర్ ఈశ్వర్.. హార్ట్‌బీటు, పల్స్ రేటు చూస్తోంటే భయమేస్తోంది. దానికి తోడు శరీరపు వేడి..''

''నో ప్రాబ్లెమ్.. డ్యాక్టర్ నయనా.. ఈ విరహాగ్ని చల్లారాలంటే ఎంత స'రసం' గుమ్మరించాలో నాకు తెలుసుకదా'' ఆమె పెదాలను అందుకుంటూ చెప్పాడు.

ఈశ్వర్ నుదుటికి పట్టిన స్వేద బిందువులు ఆ చిరుచీకట్లో మెరుస్తున్నాయి. పూర్తిగా అలసిన శరీరాలు.. తృప్తిగా.. సంతృప్తిగా..

ఈశ్వర్‌ని మరింత అల్లుకుంటూ చెప్పింది సునయన-

''డ్యాక్టర్ ఆపరేషన్ సక్సెస్''

''కాదు ఆపరేషన్ సెక్సస్''

★ ★ ★

కాలం మూడు నెలలను తనలో ఇముడ్చుకుంది.

ఓ రోజు ఆఫీస్ నుండి ఇంటికి వచ్చిన ఈశ్వర్‌ని చుట్టేస్తూ చెప్పింది సునయన...

''ఆపరేషన్ ఇన్ ది హాస్పిటల్ ఈజ్ గ్రాండ్ సక్సెస్''

అర్థం కానట్టు ముఖం పెట్టాడు ఈశ్వర్.

''ఈశూ.. నువ్వు నాన్నవు కాబోతున్నావ్''

''రియల్లీ..'' మరింత అల్లుకుపోయాడు.

''ఈశ్వర్.. ఆ సెక్సీ ఆపరేషన్‌కి కొత్త భాష్యం చెప్పనా!''

''ఏమిటి'' ఆమెలోని కొత్త ఆనందాన్ని చూస్తూ అడిగాడు.

''సెక్సీ.. అంటే ఎస్ ఇ ఎక్స్ వై కదా. యస్ అంటె సునయన. ఇ అంటె ఈశ్వర్‌ల ఎక్స్‌వై క్రోమోజోముల ఆపరేషన్.. సక్సెస్..!''

☆

